


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించిన నేత శ్రీ పరిటాల రవి. పీడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు పరిటాల రవీంద్ర. నేడు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఆ ప్రజానాయకునికి నివాళి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# అభివృద్ధికి 'రివర్స్ గేర్'






**తిరోగమనంలో 'గ్రోత్ ఇంజిన్'లు - పరిశ్రమలు తరలిపోకుండా కాపాడుకోవటమే పెద్ద సవాల్ - ప్రభుత్వ విధానాలు, పాలకుల శైలే ప్రధాన కారణం - చరమగీతం పాడకుంటే రాష్ట్ర భవిష్యత్ ప్రశ్నార్థకమే!**

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి తిరోగమనంలో పయనిస్తున్నది. ఫలితంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మృగ్యమవుతున్నాయి. ఈ విధమైన పరిస్థితికి చరమగీతం పాడని పక్షంలో మానవవనరులు నిర్వీర్యమై సామాజిక అశాంతి ఏర్పడే ప్రమాదముంది. రివర్స్ టెండర్లతో ప్రారంభమయిన ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి రివర్స్ గేర్ పడింది. టిడిపి హయాంలో అత్యంత వేగంగా పయనించిన 'గ్రోత్ ఇంజిన్'లు నేడు మందగమనంతో, కొన్ని సందర్భాలలో రివర్స్ గేర్‌తో పయనిస్తున్నాయి. అభివృద్ధిలో అత్యంత కీలకమైన పారిశ్రామిక రంగం అభివృద్ధికి నోచుకోక కునారిల్లుతోంది. పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే ప్రోత్సాహకాలు సైతం కంటితుడుపుగా మారాయి. పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే విధంగా ఏ ఒక్క చర్య చేపట్టిన దాఖలాలు కానరావటం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు గతంలో వున్న పథకాలన్నీ నీరుగారిపోయాయి. వివిధ పథకాల ద్వారా ఆయా వర్గాలకు చేకూరే లబ్ధి అడుగంటింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎకనామిక్ గ్రోత్

తరువాయి 2లో





10లో

**దళిత మంత్రులు బహిరంగ చర్చకు రావాలి: ఆనందబాబు**



## లోకేశ్ పాదయాత్ర, వైసిపి పాలనకు అంతిమ యాత్ర

**- అచ్చెన్నాయుడు**

యువగళం పాదయాత్రపై ప్రభుత్వ ఆంక్షలు జగన్ రెడ్డి అభద్రతాభావానికి అద్దం పడుతున్నాయని టిడిడి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రకటన నాటి నుంచే జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే పాలన గాలికొదిలి పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. పాదయాత్రకు తరువాయి 2లో



# యువగళంపై ఆంక్షల కత్తి

**ప్రారంభానికి ముందే అధికారపార్టీలో ప్రకంపనలు - అభద్రతాభావంతోనే అర్థం లేని ఆంక్షలు**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి 27వ తేదీ నుంచి తలపెట్టిన యువగళం పాదయాత్రకు పోలీసులు ఆంక్షలతో కూడిన అనుమతి ఇచ్చారు. ఆ ఆంక్షలు అసంబద్ధంగా వుండటంతో పాటు అనిశ్చితికి దారి తీసేవిగా వున్నాయి. పాదయాత్ర, ప్రభుత్వ వర్గాలలో ఏ మేరకు ప్రకంపనలు సృష్టిస్తున్నదో దీన్నిబట్టి అవగతం అవుతోంది. అధికార పార్టీలో అభద్రతాభావం చోటుచేసుకున్న దనటానికి పోలీసులు విధించిన షరతులే నిదర్శనం. యువగళం పాదయాత్ర ప్రారంభానికి ముందే అధికార పార్టీపై టిడిపి విజయం సాధించినట్టుగా భావించవచ్చు. పోలీసులు విధించిన షరతులు పరిశీలిస్తే అనుమతి ఇవ్వటం వెనుక దాగిన అంతరార్థాన్ని సులభంగా గ్రహించవచ్చు.

**1.** మూడు రోజులకే అనుమతి: పాదయాత్రకు మొదటి 3రోజులకే అనుమతి ఇవ్వటం 400 రోజుల పాటు అనిశ్చితి కొనసాగించేందుకే. గతంలో జగన్ పాదయాత్ర చేపట్టినప్పుడు అప్పటి డిజిపి పులివెందుల నుంచి ఇచ్చాపురం వరకు ఏకకాలంలో అనుమతి ఇచ్చారు.

2. శాంతి భద్రతల సాకుతో ఎప్పుడైనా అనుమతి రద్దు చేయొచ్చు: శాంతిభద్రలను పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపైనే వుంటుంది. యువగళం కార్యక్రమానికి వెల్లువెత్తుతున్న ప్రజాస్పందనను చూసి తట్టుకోలేకే ఈ నిబంధన పెట్టినట్టు అవగతం అవుతోంది. గతంలో జగన్ పాదయాత్ర సమయంలో అప్పటి డిజిపి యాత్ర పొడవునా శాంతిభద్రతలు పరిరక్షించాలని పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు.

3. జాతీయ, రాష్ట్ర రహదారులపై పబ్లిక్ మీటింగ్ లు పెట్టకూడదు. డిఎస్పీ అనుమతితోనే సభలు పెట్టాలి: జగన్ పాదయాత్ర సమయంలో ఈవిధమైన నిబంధన

తరువాయి 2లో




ఈ అనుభవం పనికొస్తుంది, వచ్చే ఎన్నికల్లో ఓడిపోయాక ఇదే మన పని!

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో పరిటాల వర్ధంతి



ఒక వ్యక్తిగా మొదలైన ప్రస్థానం ఒక శక్తిగా మారి రాష్ట్ర స్థాయిలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న మహనీయుడు పరిటాల రవీంద్ర అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి పలువురు నాయకులు నివాళు లర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనూరాధ, జాతీయ అధికార ప్రతినిధి, గురజాల మాల్యాద్రి, కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, పరుచూరు కృష్ణ, దేవినేని శంకర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఆలయాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి అనూరాధ**

టిటిడి ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము ప్రభుత్వాని కి వున్నదా? అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి అనూరాధ డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ టిటిడి లో జరుగుతున్న కార్యకలాపాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పూర్తి వివరాలు 10లో

చైతన్యరథం

https://www.telugudesam.org/

# అభివృద్ధికి 'రివర్స్ గేర్'







మొదటిపేజి తరువాయి..

ఇంజిన్లను గుర్తించి వాటికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయింపు చేయటంతో సగటు ఆదాయం పెంపుకు దోహదపడింది. ప్రస్తుతం ఆ గ్రోత్ ఇంజిన్‌లు అన్నీ రివర్స్ గేర్‌లో నడుస్తున్న వాతావరణం కన్పిస్తోంది. పారిశ్రామిక రంగం, వ్యవసాయ, తయారీ రంగాలు, నిర్మాణ రంగం, సేవారంగం, హార్టికల్చర్, ఆక్వా, తదితర రంగాలలో అభివృద్ధి సూచీ తిరోగమనంలో వుండటం పట్ల ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పథకాల ప్రకటన, ప్రచారంలకు చూపిన ప్రాధాన్యత వాటికి నిధుల కేటాయింపు, అమలులో చూపకపోవటంతో అవన్నీ కేవలం కంటితుడుపు చర్యలుగానే మిగిలిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతోంది.

రాష్ట్రంలో ప్రస్తుతం నూతన పెట్టుబడుల మాట దేవుడెరుగు, వున్న పరిశ్రమలనే అతికష్టం మీద కాపాడుకోవాల్సిన పరిస్తితి నెలకొని వుంది. పలు పరిశ్రమలు ఇప్పటికే తట్టా, బుట్టా సర్దేసుకొని ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. ఆ జాబితాలో మరికొన్ని సంస్థలు త్వరలోనే వేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. తెలుగుదేశం హయాంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం వుంటే ప్రస్తుతం మొదటి పదిస్థానాలలోనూ లేకపోవటం ఆందోళనకర పరిణామమే. స్థూల విలువ జోడింపు (జీవిఏ)కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వృద్ధి రేటు 2018 -19 సంవత్సరంలో 10.24 శాతం వుంటే 2020-21 సంవత్సరం నాటికి అది 3.26 శాతంకు దిగజారటం ప్రస్తుత పరిస్థితికి దర్పణం పడుతోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం వాటా 0.5 కంటే తక్కువగా వున్నట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, పాలకుల వ్యవహార శైలి తదితర అంశాలన్నీ పారిశ్రామిక పెట్టుబడులపై ప్రభావం చూపుతాయి. 2014-19 మధ్య చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ప్రభుత్వంపై పారిశ్రామిక వేత్తలలో భరోసా ఏర్పడింది. ఫలితంగా రిలయన్స్, టీసీఎల్, వోల్టాస్, డిక్సన్, ఫ్లెక్స్ ట్రానిక్స్, డిక్సన్, సెల్ కాన్, ఫాక్స్ కాన్, హీరో గ్రూపు, భారత్ ఫోర్డ్, అశోక్ లేల్యాండ్, అపోలో టైర్స్, ఇసుజు, కియా మోటార్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవటానికి ప్రభుత్వ వ్యవహార శైలి, విధాన నిర్ణయాలే కారణమని చెప్పవచ్చు. రివర్స్ టెండరింగ్, విద్యుత్ పీపీఏల రద్దు వంటి చర్యలు పారిశ్రామిక రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇదే పరిస్థితి కొనసాగిన పక్షంలో రాష్ట్రభవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముంది.

# లోకేశ్ పాదయాత్ర
# వైసీపీ పాలనకు అంతిమ యాత్ర

మొదటిపేజి తరువాయి..

రక్షణ కల్పించాల్సిన పోలీసులే, ఆంక్షలు విధించటం సరికాదన్నారు. సీఎం పర్యటనలకు ముళ్ల కంచెలు పెట్టి మరీ రక్షణ చర్యలు చేపడుతున్న పోలీసులు లోకేశ్ పాదయాత్రకు ఆంక్షలు విధించటం ఏంటి? బందోబస్తు కల్పించాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థకు లేదా? అని ఆయన ప్రశ్నించారు. జగన్ పాదయాత్రకు టీడీపీ ప్రభుత్వం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయటంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కానీ ప్రభుత్వం లోకేశ్ పాదయాత్రకు అడుగడునా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ప్రతిపక్ష నేతలకు పాదయాత్ర చేసే హక్కు లేదా ? నాడు చంద్రబాబు నాయుడు ఇలాగే వ్యవహరిస్తే జగన్ రెడ్డి పాదయాత్ర చేసేవారా? అధికారంలోకి వచ్చేవారా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా పాదయాత్రను అడ్డుకోలేరన్నారు. గన్ పాలనలో దగా పడ్డ ప్రజలంతా లోకేశ్ రాక కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. లోకేశ్ పాదయాత్రతో వైసీపీ పాలనకు అంతిమయాత్ర మొదలైనట్టేనన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి 1983 నాటి ప్రభంజనం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## బ్రాహ్మణుల సంక్షేమానికి చర్యలు శూన్యం: రాకేష్ శర్మ

రాష్ట్రంలో సాగుతున్న ప్రస్తుత పాలనలో బ్రాహ్మణ జాతికి అన్యాయం జరిగిందని, కార్పొరేషన్, సొసైటీ నీ నిర్వీర్యం అవుతుంటే కనీసం అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం లేదని టిడిపి నాయకుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉపాధ్యక్షులు రాకేష్ శర్మ అన్నారు. విశాఖట్నంలో మంగళవారం అంబిక సీ గ్రీన్‌లో సర్వసభ్య సమావేశం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలుగదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ జాతికి ప్రతి జిల్లాలో బ్రాహ్మణ భవన్‌కు సుమారుగా 1200 గజాలు ఇచ్చారని, కనీసం వాటికి సంబంధం వున్న కాగితాలు కూడా లేకుండా చేయడం దారుణమన్నారు. మురళినగర్‌లో ఇచ్చిన స్థలానికి పేపర్లే లేవు అనడం విడ్డూరమన్నారు. అధ్యక్షులు సత్యవడ దుర్గ ప్రసాద్ కోనురు సతీష్ శర్మ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు .జివిఎల్ నరసింహారావు.బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర పాల్గొన్నారు.

# యువగళంపై ఆంక్షల కత్తి

మొదటిపేజి తరువాయి..

విధించలేదు. ఎందుకంటే అప్పటి టిడిపి ప్రభుత్వానికి ఆ యాత్రను అడ్డుకునే ఉద్దేశం లేదు. ప్రజాస్వామ్య నియమాలకు చంద్రబాబు కట్టుబడి వుంటారనటానికి ఇదే నిదర్శనం.

4. పాదయాత్రను పబ్లిక్ మీటింగ్ చేయకూడదు. ట్రాఫిక్ జామ్ చేయకూడదు: గతంలో జగన్ పాదయాత్ర పొడవునా పలుచోట్ల బహిరంగ సభలు నిర్వహించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పోలీసు యంత్రాంగం బాధ్యత

5. మైకు వాడాలంటే డిఎస్పీ అనుమతి ఉండాల్సిందే: టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సభలకు భారీగా ప్రజాస్పందన లభించింది. ఆ విషయాన్ని రాష్ట్రప్రజలంతా గమనించారు. భారీగా వున్న జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించాలంటే తగిన సామర్థ్యం వున్న మైకు లేకుండా ఎలా సాధ్యపడుతుంది.

6. రోడ్లను బ్లాక్ చేయరాదు: రహదారులపై ప్రజలు, వాహనాలు స్వేచ్ఛా పయనానికి తగిన చర్యలు తీసుకోవలసిన బాధిత పోలీసు యంత్రాంగం పై వుంటుంది.

7. పాదయాత్రలో అనుమతించిన వాహనాలే వుండాలి: ఏదైనా కారణంచేత యాత్రలో పాల్గొనే వాహనం చెడిపోతే, ఈ షరతు సాకుతో వాహనాలను కుదించే ఆలోచన గా కనిపిస్తోంది. దీనిని అడ్డంపెట్టుకొని పాదయాత్రకు హాజరయ్యే వారిని ఇబ్బంది పెట్టె అవకాశముంది.

8. పాదయాత్రకు వచ్చే జనాన్ని నియంత్రించేందుకు పార్టీ యే మేల్, ఫిమేల్, వాలంటీర్లను పెట్టాలి: పోలీసు బాధ్యతలను సైతం ప్రతిపక్ష పార్టీలకు అప్పగించటమే అవుతుంది.

9. ఆర్గనైజర్స్ షెడ్యూల్ కు కట్టుబడి వుండాలి: పాదయాత్రకు హాజరయ్యే ప్రజలు, వాతావరణ స్థితిగతులను బట్టి స్వల్ప మార్పులు జరిగే అవకాశం వుంది. ఈ షరతు పేరుతో యాత్రను అడ్డుకునే అవకాశం.

10. డిజే, లౌడ్ స్పీకర్లు వాడరాదు: గతంలో జగన్ పాదయాత్ర సమయంలో లేని నిబంధన ఇప్పుడేందుకు పెట్టారు.

11. టపాసులు కాల్చరాదు: ఉత్సాహంతో వున్న కొంతమంది ప్రజలు ఇటువంటివి చేస్తే ఆ నిబంధన సాకుతో యాత్రకు ఆటంకం కలిగించే అవకాశముంది.

12. నిబంధనల మేర డ్రోన్ కెమెరాలు వినియోగించాలి: ఏదో ఒక మిషతో యువగళం యాత్రకు రానున్న ప్రచారాన్ని అడ్డుకునేందుకే ఈ షరతు.

13. పాదయాత్రలో పాల్గొనే ప్రతి ఒక్కరి భద్రత, బాధ్యత నిర్వాహకులదే: జగన్ పాదయాత్ర సమయంలో పూర్తి కాలం భాద్రా ఏర్పాట్లు కల్పించాలని పోలీసు యంత్రాంగానికి అప్పటి డిజిపి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఆ బాధ్యత తమది కాదన్నట్టు వ్యవహరించటం విడ్డూరం.

14. పాదయాత్రలకు హాజరయ్యేవారు విధ్వంసాలకు పాల్పడితే నిర్వాహకులదే బాధ్యత: యువగళం యాత్రలో కొన్ని అసాంఘిక శక్తులు చొరబడి హింసను ప్రేరేపించే అవకాశం వున్నందున యాత్రకు పూర్తి భాద్ర కల్పించాలని కోరుతూ టిడిపి ఇటీవలే డీజీపీకి లేఖ రాసింది. ఈ నేపధ్యంలో ఈ నిబంధన పలు అనుమానాలకు దారితీస్తోంది.

15. పై నిబంధనలు ఉల్లంఘిస్తే నిర్వాహకులదే బాధ్యత: వివిధ షరతులకు సంబంధించి పైన వివరించిన నేపధ్యంలో ఏదో ఒక సాకుతో యాత్రకు అడ్డుతగిలే ప్రయత్నం వెల్లడవుతోంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీకి మరో అవకాశం ఇస్తే విధ్వంసం, అరాచకం, దౌర్జన్యాలు పెరిగిపోతాయి. సంక్షేమం పేరుతో ప్రభుత్వం దోపిడీ చేస్తోంది. ఆక్వా రైతులు ఇప్పటిక విసుగెత్తిపోయారు.

- గుండ లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యే

# పిఓను సరెండర్ చేయాలంటూ దీక్ష



ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఉద్యోగులపై ఆరోపణలు గుప్పిస్తూ, మన్యం అభివృద్ధికి ఆటకంగా మారి గిరిజనుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పాడేరు ఐటిడిఏ పీఓ రోణంకి. గోపాలకృష్ణ మాకు వద్దంటూ. పలు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పాడేరు ఐటిడిఏ ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్ష 35 రోజుకు చేరుకుంది. ఈ దీక్ష శిబిరానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కో. కన్వీనర్ ప్రభుదాస్ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ. గిరిజన ఉద్యోగులు మేధావులు విద్యావంతులు సమస్యని పరిష్కారానికి సామరస్యమైన వాతావరణ సూచించడం మానేసి అధికారులకు కొమ్ము కాయడాన్ని ప్రజా సంఘాల వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఐటిడిఏ పీఓ గోపాలకృష్ణ వైఖరిని స్వయంగా గిరిజన ప్రజా ప్రతినిధులు పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఎండా గడుతున్న స్వయంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్రకు ప్రోటోకాల్ పాటించలేదని ఓ మహిళను కూడా గౌరవించకుండా తనకు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తూ అవమానానికి గురి చేయడం మొదలగు అంశాలపై జాతీయ రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## యువతకు అండగా యువగళం: అచ్చెన్నాయుడు

యువతకు అండగా టీడీపీ యువ నాయకుడు నారా లోకేశ్ చేపడుతున్న యువగళం పాద యాత్రను టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి కోట బొమ్మాళి మండలం, నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షుడు, నేతలతో కలిసి యువగళం పోస్టర్ ను విడుదల చేశారు. ఎన్నికలకు ముందు మూడున్నర లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఉత్తుత్తి జాబ్ క్యాలెండరుతో యువత గొంతు కోశాడని దుయ్యబట్టారు.

## టిడిపి నేతలకు కూన రవికుమార్ దిశా నిర్దేశం



జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం, పార్లమెంటరీ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ సాధకారిత అధ్యక్షులతో పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కూన రవి కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లోకేశ్ చేపట్టబోయే యువగళంపై చర్చించారు. పాదయాత్రను టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఎప్పటికప్పుడు ఖండించాలని ఆయన సూచించారు.

## పాదయాత్రకు యువత సంపూర్ణ మద్దతు

రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలతో ఉన్నారని, వారి గొంతును బలంగా ప్రజల్లో వినిపించడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల మద్దతు పూర్తిగా ఉందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. పాదయాత్రకు మద్దతుగా సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులుతో కలిసి పట్టణంలో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిధులను దారిమళ్లించడమే కాకుండా అణగారిన కులాలకు చెందిన దాదాపు 27 సంక్షేమ పథకాలకు మంగళం పాడి ప్రభుత్వం వారికి తీరని ద్రోహం చేస్తుందని, అలాగే ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్ అని చెప్పి ఇప్పుడు దాని ఊసేలేదని అన్నారు. డీఎస్‌సి ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సర్దుబాటు పేరుతో ఉపాధ్యా యులకు పనిభారాన్ని పెంచి, విద్యావిధానాన్ని భ్రష్టు పట్టించారని, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఎలాగూ చేయలేక, ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేశారని అన్నారు. యువగళం పాదయాత్రలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అడుగడుగున చర్యలు ఉంటాయని భయపడుతూ ముఖ్యమంత్రి ఈ యాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా యాత్ర కొనసాగుతుందని అన్నారు.

## కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలి

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండాలని జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం చీపురుపల్లిలో పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తర్వాత కార్యకర్తలు ఆయన మాట్లాడారు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



## సైకో పాలనతో రాష్ట్రం అంధకారం: కళా వెంకట్రావు

సైకో పాలనపై తెలుగు దేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట సమర శంఖం పూరించారని టిడిపి సీనియర్ అధినేత కళా వెంకట్రావు పేర్కొన్నారు. ఫాసిస్ట్ కబంధహస్తాలలో బందీయైన రాష్ట్రాన్ని రక్షించడానికి, భూ భకాసురుల భరతం పట్టేందుకు ఈ యాత్ర దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్వేష, విధ్వంస పరిపాలనతో రాష్ట్ర భవిష్యత్తు అంధకారం అయిందని ఆయన అన్నారు. అప్పుల సాధన కోసం ప్రజలంతా లోకేష్ కలిసి నడవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## అధికారులపై అయ్యన్న ప్రైవేట్ కేసు

తమ ఇంటి గోడను ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో కూల్చడంపై తన కుమారుడు రాజేష్ సోమవారం నర్సీపట్నం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రైవేటు కేసు వేసినట్లు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గత సంవత్సరం జరిగిన ఘటనపై ఏఎస్పి, ఆర్డిఓ, తహసిల్దార్, ఇరిగేషన్ ఏఈ, రెవెన్యూ సిబ్బంది, మొత్తం 14 మందిపై కేసు వేశామని తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## 108 వాహన సిబ్బంది నిరసనలు

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 22 మండలాల్లో 108 అంబులెన్సులు 26 ఉన్నాయి. వీటి ద్వారా 65 మంది ఈఎంటీలు, మరో 65 మంది పైలెట్లు సేవలందిస్తున్నారు. వీరి వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరికి నవంబర్, డిసెంబర్, జనవరి నెల వేతనాలు జమ కాలేదు. వేతనాల బకాయితోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 108 సిబ్బంది కోరుతున్నారు. తమ డిమాండ్ల సాధనకు విధులు నిర్వహిస్తూనే మండలాల వారీగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చింతపల్లి లో నిరసన కార్యక్రమం చేపట్టారు.

## పాదయాత్రను ఆపలేరు: వజ్జ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆపడం ఎవరి తరం కాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమావేశాలు, పర్యటనలు చేస్తుంటే వారి సమావేశాలకు ప్రజలు పోటెత్తుతున్నారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోతే పాదయాత్ర చేసేవాడని ప్రశ్నించారు.

## ఆర్కే బీచ్‌లో ఆకట్టుకున్న ఫ్లాష్ మాబ్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న యువగళం పాదయాత్రకు సంబంధించి విశాఖలోని ఆర్కే బీచ్‌లో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. మంగళవారం ఈ వేడుక ఆకట్టుకుంది. జై తెలుగుదేశం, జై జై నారా లోకేష్ అంటూ నినాదాలు చేశారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రతిపక్షాలకు మాత్రమే వర్తించేలా వైసిపి తుగ్లక్ జీవో తీసుకువచ్చింది. ఓటమి భయంతోనే యువగళం పేరిట లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటుంది.

-అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎమ్మెల్యే



# జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

-కాకినాడులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనపై కాకినాడ సీటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మండిపడ్డారు. వైసిపి పాలనలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి మన కాకినాడకు కార్యక్రమంలో భాగంగా 19వ డివిజనలో పర్యటించారు. వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కొండబాబు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలను నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్ పలివల రవి, అనంత కుమార్, యండమూరి చందర్రావు, మిర్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమాడి



నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు చుండ్రు వీరాజు చౌదరి ట్రైం టీ షాప్‌ని టిడిపి పేద కుటుంబానికి అంద చేస్తున్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ,రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు

## ఏలూరులో ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి



ఏలూరు ఫైర్ స్టేషన్ వద్ద పరిటాల చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నేతలు

పరిటాల రవీంద్ర గారి వర్ధంతి సందర్భంగా ఏలూరులో స్థానిక ఫైర్ స్టేషన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి మాగంటి బాబు,ఏలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చోడే వెంకటరత్నం, పూజారి నిరంజన్, బీజీజీ తిలక్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కోరుతూ బైక్ ర్యాలీ



ప్రత్తిపాడు నుంచి అన్నవరం వరకు వరుపుల ఆధ్వర్యంలో టీడీపీ బైక్ ర్యాలీ

యువగళం పేరుతో ఈనెల 27 నుంచి జరిగే లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ ప్రత్తిపాడులో టీడీపీ ఇన్‌చార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో 5వేల మోటార్ సైకిళ్లతో నిర్వహించిన బైక్ యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ప్రత్తిపాడు నుంచి అన్నవరం వరకు వరుపుల రాజా బైక్ యాత్రను ప్రారంభించారు. ఇదే క్రమంలో పోలీసులు టీడీపీ కార్యాలయం సమీపంలో బైక్‌యాత్రను అడ్డుకుని అనుమతి లేదని నిలిపివేశారు. దీంతో రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ నేతలు చేస్తున్న ర్యాలీలకు, సభలకు అనుమతి ఉంది కానీ ప్రతిపక్ష నేతల ర్యాలీలకు అనుమతి లేదా అని మండిపడ్డారు. తన బైక్ యాత్రకు నాలుగురోజులు ముందుగానే ఎస్ఐ, సీఐ, డీఎస్పీలకు తెలియజేశామన్నారు. బైక్ ర్యాలీని పోలీసులు నిలువరించలేక తప్పుకోవడంతో గ్రామంలో టీడీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రత్తిపాడునుంచి ధర్మవరం శివారు వరకు ఆరు కిలోమీటర్ల దూరం ఈ పాదయాత్ర కొనసాగించారు. వరుపుల రాజా మాట్లాడుతూ లోకేష్ యువగళం యాత్ర గురించి వైసీపీకి భయపట్టుకుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## మూడున్నరేళ్లలో రాష్ట్రం అంధకారమైంది: ఆరిమిల్లి



ఇరగవరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆరిమిల్లి, తదితరులు

మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రం పూర్తిగా అంధ కారంగా తయారైందని మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇరగవరం మండలం యర్రాయిచెరువు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరిమిల్లి మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశానంటాయని అన్నారు. ప్రతి ఏడాది యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఎటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేని అసమర్థత అన్నారు. కార్యక్రమంలో తణుకు మండల పార్టీ అధ్యక్షులు పీతాని మోహన్, ఇరగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వేండ్ర జనార్ధన్ గ్రామ పార్టీ అధ్యక్షులు, నరసాపురం పార్లమెంట్ ఎస్.సి. సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు, జుత్తిగ మహేష్, కుక్కల వెంకటరత్నం, జుత్తిగ ప్రభాకరరావు, జుత్తిగ శ్రీనివాస రావు, పాలా రంగారావు, చింతపల్లి సత్యనారాయణ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆశ్రమంలో లోకేష్ జన్మదిన వేడుకలు

యువనేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రముఖ మానసిక దివ్యాంగుల సేవా సంస్థ ఆశ్రమంలో నిడదవోలు నియోజకవర్గం టిడిపి నాయకులు కుందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ యువ నేత నారా లోకేష్ జన్మదినాన్ని ఇక్కడ జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. స్పందన మానసిక సంఘ డైరెక్టర్ జితేంద్ర మాట్లాడుతూ తమ స్పందన సంస్థకు కుందుల సత్యనారాయణ స్థాపించిన నాటి నుంచి అన్ని విధాల సహాయపడుతూ, దివ్యాంగులకు వెనుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి అల్పాహారం, భోజన వసతి కల్పించి, ఫ్రూట్స్, దుప్పట్లు పంపిణీ చేశారు. దివ్యాంగులకు అన్ని విధాలా టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

## అధ్వాన పాలనపై పోరాడదాం



భీమవరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న రామకృష్ణ చౌదరి, సీతారామలక్ష్మి, పార్టీ కార్యకర్తలు, నాయకులు

భీమవరం టిడిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి లోకేష్ పుట్టినరోజు కేకును టిడిపి నాయకుడు చిరుకూరి రామకృష్ణచౌదరితో కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు గంటా త్రిమూర్తులు, మద్దుల రాము ఆధ్వర్యంలో భీమవరం గునుపూడి శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, వేధింపులు, హత్యలు, అన్యాయలపై లోకేష్ తనదైన శైలితో ఎదురించి పోరాడుతున్నారని, త్వరలో లోకేష్ నిర్వహించనున్న యువగళం పాదయాత్రలో టిడిపి శ్రేణులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, మెరగాని నారాయణమ్మ, టిడిపి నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, రేవు వెంకన్న, గునుపూటి తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



పరిపాలనపై శ్రద్ధ పెట్టకుండా ప్రతిపక్షాలపై దృష్టిపెట్టిన నిర్లక్ష్యపు ప్రభుత్వమిది. నారా లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవాలని చూడటం ప్రభుత్వ పైశాచికానికి పరాకాష్ట.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి

# బడుగులకు భరోసా

## పరిటాల రవి వర్ధంతి కార్యక్రమాల్లో పలువురు టిడిపి నాయకులు




పరిటాల రవి చిత్రపటం వద్ద ప్రత్తిపాటి పుల్లారావు నివాళి

## పేదల పక్షపాతి

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు భరోసాగా నిలిచిన వ్యక్తి పరిటాల రవి అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం జరిపి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడని కొనియాడారు. చిలకలూరిపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి జరిగింది. రవీంద్ర చిత్రపటానికి ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన అధ్యక్షత వహించారు. టిడిపి సీనియర్ నాయకులు జంగా వినాయకరావు దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.



దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వర్ధంతి

## సేవా నిరతి

**- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి ఘనంగా జరిగింది. రవి చిత్రపటానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి, పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్రసాదించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని, రాయలసీమ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రతి ఒక్కరి గుండెలో నిలిచిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సాదనాల వెంకటేశ్వరమ్మ, గూడపాటి పద్మశేఖర్, వడ్లమూడి కొమ్మినేని రామారావు, చలపతిరావు, జాలిపర్తి గోపాలకృష్ణ, ఇరుగులపాటి దిలీప్, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. అనంతరం జోహార్ పరిటాల రవీంద్ర, అమర్ రహే పరిటాల రవీంద్ర అని నినాదాలు చేశారు.

### 'యువగళం' విజయం కోసం పాదయాత్ర

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆ పార్టీ పామర్రు ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. పామర్రులోని టిడిపి కార్యాలయం నుంచి ఉండ్రపూడి ఆంజనేయ స్వామి విగ్రహం వరకు ఈ యాత్ర సాగింది. ముఖ్యఅతిథిగా టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పామర్రులో పాదయాత్రగా వెళ్తున్న వర్ల కుమార్ రాజా, కొనకళ్ల

### పరిటాల రవికి ఘన నివాళి

పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో పరిటాల రవీంద్ర వర్ధంతి ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్రసాదించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని, రాయలసీమ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి అన్నారు. బడుగు బలహీన వర్గాల ధన, మాన, ప్రాణాలను కాపాడి నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి, ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి, అరాచక శక్తులకు సింహ స్వప్నమై నిలిచి అమరుడయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, హెచ్ఆర్‌డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు పండ్లు పంపిణీ

గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో, నిర్మల్ హృదయ్ భవన్‌లో మంగళవారం ధూళిపాళ్ల వీరయ్య చౌదరి, పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అంధులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, రాజ్యసభ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, టిడిపి గుంటూరు వెస్ట్ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), టిడిపి నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాసరి రాజా మాస్టారు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వత్సవాయిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని వత్సవాయి మండలంలో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరిగారు. తొలుత నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి వత్సవాయి మండల అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీను, చిట్టూరి రమేశ్, పెద్ది రామారావు, కణతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ పాల్గొన్నారు.

### వైసిపికి రోజులు దగ్గరపడ్డాయి

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి గన్నవరం ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడు అన్నారు. లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా విజయవాడ రూరల్ మండల తెలుగు యువత ఆధ్వర్యంలో నిడమానూరు నుంచి రామవరప్పాడు వరకూ పాదయాత్ర నిర్వహించారు. తొలుత దీన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అ ర్జునుడు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనతో ప్రజలు విసిగిపోయారని, చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తును అధోగతి పాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించి నవరత్నాల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. రావణుడి పాలన బొగొట్టేందుకు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేపట్టారన్నారు.

## బిసిల ద్రోహి సీఎం జగన్: తంగిరాల సౌమ్య



ఈ ప్రభుత్వం బిసిల ద్రోహి అని, బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని టిడిపి నందిగామ నియోజకవర్గ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నారా లోకేశ్ పాదయాత్రకు సంఘీభావంగా బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి దుర్గమ్మ గుడి వరకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చేపట్టిన పాదయాత్రకు నందిగామ నుంచి బిసి నేతలు భారీగా తరలివెళ్లి విజయ వంతం చేయాలని కోరారు. బిసిలంతా ఏకమై టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ అసమర్థ, అవినీతి పాలనతో అన్ని వర్గాల ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. సంక్షేమం మాటున ప్రజలను మోసగిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి.
- దామచర్ల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే



# పాదయాత్రను అడ్డుకోలేరు: సోమిరెడ్డి



రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఎమర్జెన్సీని తలపిస్తూ నియంతృత్వ పరిపాలన సాగిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైసిపి నియంత పాలన సాగిస్తున్నదని ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు బనాయించడం, విమర్శించిన వారిని జైల్లో పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ వెంకటాచలం మండలం అధ్యక్షులు గుమ్మ గుమ్మడి రాజా యాదవ్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయడం తనపై 8 తప్పుడు కేసులు బనాయించడం జరిగిందన్నారు. పోలీసులు కూడా అధికార పార్టీ నేతలు చెప్పినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థల్ని దిగజార్చారని ఆయన ధ్వజమెత్తారు. నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను విధించడం విడ్డూరమన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలకు ఎవరు ఎటువంటి అడ్డంకులు ఏర్పరచలేదని విషయం వారు గుర్తు చేసుకోవాలన్నారు. నారా లోకేష్ ఈనెల 27 నుండి కుప్పం నుంచి తమ పాదయాత్రను ఇచ్ఛాపురం వరకు ఏడాది పాటు కొనసాగిస్తారని ఆయన చెప్పారు.

## టిడిపి నాయకురాలి మృతికి నేతల సంతాపం

దొరవారిసత్రం మండల తనయాలికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు నంచి రమణమ్మ మంగళవారం కావలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె హైదరాబాద్‌కు వెళ్లి కారులో తిరిగి వస్తుండగా కావలి సమీపంలో ప్రమాదం జరిగింది. గాయ పడిన ఈమెను ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఈమె మృతి పట్ల టిడిపి సూళ్లూరుపేట నియోజక వర్గం ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేత, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసుల నాయుడు సంతాపం తెలిపారు.

## పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ తగదు: గొట్టిపాటి



పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలెం లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. పలువురు రైతులు రీసర్వే, భూ హక్కు తదితర అంశాల గురించి ఎమ్మెల్యే రవికుమార్ వద్ద వాపోయారు. రీ సర్వే అంటూ పాసుపుస్తకాలపై జాతీయ చిహ్నం తీసివేసి జగన్ ఫొటో ముద్రించటం అవివేకం అని అన్నారు. ఇలాంటి తుగ్లక్ చర్యలు వలన రైతుల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రవికుమార్ తెలిపారు.

## యువగళాన్ని అందరూ విజయవంతం చేయాలి

జనవరి 27 నుంచి యువగళం పేరుతో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రలో తెలుగుదేశం నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పిలుపునిచ్చారు. పాదయాత్ర కుప్పంలో ప్రారంభమై 400 రోజులు, 4000 కిలోమీటర్ల దూరం సాగి ఇచ్ఛాపురంలోముగుస్తుందని. ఈ యాత్రలో రైతులు, యువత, మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## అడ్డగోలు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా రొట్టెల పండగ సమయంలో అధికార యంత్రాంగం చేప డుతున్న అడ్డగోలు నిర్మాణాలపై చర్యలు తీసుకోవా లని టీడీపి మైనార్టీ సెల్ నేతలు సోమవారం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## పాదయాత్ర సక్సెస్ గ్యారంటీ: ముత్తుముల

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈనెల 27వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభి స్తున్న పాదయాత్ర విజయవంతం అవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మంగళవారం లోకేష్ పాదయాత్ర ను ఉద్దేశించి మాట్లాడుతూ, లోకేష్ పాదయాత్రకు మద్దతుగా వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఆయన వెంట తామందరూ ఉన్నామని అన్నారు.




## ఘనంగా పరిటాల రవి వర్ధంతి

సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మంగళవారం మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్, సంతనూతలపాడు గ్రామ ప్రధాన కార్యదర్శి మాదాల శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండలం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవి లత, బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి రంప తోటి అంకారావు, బాపట్ల పార్లమెంట్ టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, సంతనూతలపాడు మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పాతూరి సందీప్, సంతనూతలపాడు మండలం టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మలపాని వంశీకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాగర్లమూడి వంశీకృష్ణ, సంతనూతలపాడు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మక్బూల్, సంతనూతలపాడు మండలం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, నలగట్ల సుబ్బారావు, బొడ్డు చంద్రబోస్, పొన్నం భాస్కరరావు, బొడ్డపాటి వీరయ్య, చెరుకూరి శ్రీనివాసులు, సాదినేని వెంకట్రావు, రాయళ్ళ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన 50 కుటుంబాలు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా గూడూరు మండలం, తిప్పవరప్పాడు గ్రామంలోని హరిజన వాడలో 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరాయి. వారికి గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డా॥ పాశం సునీల్ కుమార్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం మాటున అవినీతి పాలన సాగిస్తున్న వైసిపికి త్వరలో ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు

టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కందుకూరు పట్టణములోని 28వార్డులో నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ దోపిడీ, చేతగాని పరిపాలన, టిడిపి విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దామా మల్లేశ్వరరావు. మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పాలనలో వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు ప్రజల సొమ్మును దోచుకుని తింటున్నారని ఆరోపించారు

## లోకేష్ పాదయాత్ర సక్సెస్ చేయండి

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27న చేపట్టనున్న పాదయాత్రలో యువత పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే దివి శివరాం పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలో టిడిపి కార్యాలయంలో యువగళం పోస్టర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో యువత ఉపాధి లేక భవిష్యత్ అంధకారంలోకి వెళ్లిపోయిందన్నారు. ఏటా జంబో క్యాలెండర్ ప్రకటిస్తానని జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహా పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. అలాగే వచ్చే ఎన్నికల్లో వైసిపికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పరిటాల రవి నిత్యం పేదల గురించే ఆలోచించేవారు. చేతనైనంత సేవ చేసి పేదలకు చేరువ కావాలి అనుకునేవారు. మా జ్ఞాపకాల్లో ఆయనెప్పుడూ సజీవమే.

– పరిటాల సునీత, మాజీ మంత్రి



## కడపలో భారీ పాదయాత్ర

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్రకు మద్దతుగా మంగళవారం కడపలో భారీ పాదయాత్ర నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమై 7 రోడ్స్ సర్కిల్, కృష్ణ సర్కిల్, దేవుడి కడప వరకు ఈ పాదయాత్ర సాగింది. 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు. దేవుని కడపలో 108 కొబ్బరికాయలు కొట్టి వెంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శులు హరి ప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్యాపిలిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

కర్నూలు జిల్లా ప్యాపిలి పట్టణంలోని 14 వార్డుల్లో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లిన టిడిపి నాయకులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆర్ఈ రాఘవేంద్ర, టిడిపి డోన్ నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు చంద్రపల్లె లక్ష్మీనారాయణ, టిడిపి నంద్యాల జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్, టిడిపి ప్యాపిలి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలసల గ్రామానికి రోడ్డు వేయండి

పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండల అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ కోరారు. వలసల గ్రామ ప్రజలతో కలిసి మంగళవారం ఆయన ఎండీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో వలసల గ్రామానికి రోడ్డు మంజూరైందని, అప్పుడు మొదలు పెట్టి జరిగిన పని తప్ప వైసిపి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనిని నిలిపివేశారని, వలసల గ్రామంలోని మూడు వార్డుల్లో టిడిపి గెలిచిందనే అధికార పార్టీ నాయకులు ఇలా కక్షకట్టారన్నారు. తక్షణమే వలసల గ్రామానికి రోడ్డు వేయాలన్నారు. లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ బిసి సెల్ కమిటీ సభ్యులు వలసల సుధాకర్, డోన్ మండలరి తెలుగు యువత కమిటీ ఉపాధ్యక్షులు వలసల రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడపలో ప్రత్యేక ప్రార్థనలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టే యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని బుధవారం సాయంత్రం 4 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి అమీన్ పీర్ పెద్ద దర్గా, మరియాపురంలోని కేథలిక్ చర్చి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి తెలిపారు. కడప పార్లమెంట్ పరిధిలోని తెలుగు యువత నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, టిడిపి విద్యార్థి సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# బడుగుల ఆశాజ్యోతి

### పరిటాల రవి వర్ధంతి కార్యక్రమాల్లో పలువురు టిడిపి నాయకులు



వెంకటాపురంలోని పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న జీకే పార్థసారథి, పరిటాల శ్రీరామ్

సత్యసాయి జిల్లా వెంకటాపురంలోని పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద ప్రముఖులు నివాళులర్పించారు. టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జీకే పార్థసారథి, పరిటాల శ్రీరామ్, అభిమానులు పాల్గొన్నారు.

**ఘన నివాళి**

టిడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ అసెంబ్లి ఇన్‌చార్జి జీకే పార్థసారథి ఆదేశాల మేరకు మాజీమంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి మంగళవారం పెనుకొండలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొక్కసంపల్లి రామకృష్ణప్ప, మునిమడుగు చిన్న వెంకట రాముడు, మాజీ ఎమ్మెల్యే అల్లుడు శశిభూషణ్, మండల కన్వీనర్ సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురంలో..**

అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత నాయకులు రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండలవ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కనగానపల్లిలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పరిటాల రవి వర్ధంతి జరిగింది. కనగానపల్లికి చెందిన మండల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొని నివాళులర్పించారు.

**పేదల పక్షపాతి**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర అని పలువురు వక్తలు కొనియాడారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం పరిటాల రవి వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బి.వెంకటనారాయణ, మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు కార్తీక్ నందన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పరిటాల రవి జోహార్ అని నినదించారు.



పెనుకొండ టిడిపి కార్యాలయంలో..



ఆత్మకూరులో..



కనగానపల్లిలో..



## పరిటాల రవికి తారకరత్న నివాళి

పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. సినీ నటుడు నందమూరి తారకరత్న, పరిటాల శ్రీరామ్, ధర్మవరపు మురళి, ఎల్.నరేంద్ర చౌదరి, టిడిపి రాప్తాడు మండలం నాయకులతో కలసి దగ్గుబాటి శ్రీనివాసులు నివాళులర్పించారు.

# దొంగనోట్ల కేసులో ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే రాచమల్లుపై టిడిపి నేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఫైర్

కర్నాటకలో దొంగనోట్ల కేసులో పట్టుబడిన ఆంధ్రప్రదేశ్ బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డికి శిష్యురాలు అని టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రొద్దుటూరు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే రజనిని డైరెక్టర్ చేసి, ఆమె ద్వారా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి దొంగనోట్ల మార్పిడి, లావాదేవీలు జరిపారన్నారు. తనపై దొంగ కేసులు పెట్టి, జైలుకు పంపించి ప్రొద్దుటూరులో రజనీ ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ సభ నిర్వహించారన్నారు. మహిళలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎర్రచందనం దొంగలకు, మట్కా క్రికెట్ బుకీలకు దొంగ నోట్లు మార్పిడి వేసే వారికి కౌన్సిలర్ సీట్లు ఇచ్చారని మండిపడ్డారు. ప్రొద్దుటూరులోని వ్యాపారస్తులు ఎమ్మెల్యేతో లావాదేవీలు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. కర్నాటకలో దొరికిన దొంగ నోట్ల కేసులో సూత్రధారి రాచమల్లేనని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, సీబీఐ, ఈడీ, గవర్నర్‌కు కూడా వినతిపత్రం అందిస్తామన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఫ్యాక్షనిస్టుల అరాచకాలతో బలవుతున్న పీడిత ప్రజల పక్షాన నిలిచి, వారికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ప్రసాదించిన వ్యక్తి... సామాజిక సమానత్వం కోసం తపించిన ప్రజాస్వామ్యవాది పరిటాల రవీంద్ర.
- నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా పరిటాల వర్ధంతి



రాష్ట్రవ్యాప్తంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పరిటాల చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన నాయకుడు పరిటాల రవీంద్ర అని టిడిపి నాయకులు అన్నారు. ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలై పోయిన నేత పరిటాల రవి అని, ఆయన జీవితం పోరాటాల మయం. భూస్వామి పేదల పక్షపాతిగా పేద బడుగు బల వర్గాల కోసం అన్ని పోగొట్టుకున్న నేతఅని టిడిపి శ్రేణులు పరిటాల రవిను గుర్తు చేసుకున్నారు. ఇటు ఉమ్మడి కృష్ణాజిల్లాలోను, అటు రాయలసీమలోనూ ఘనంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. 'సామాజిక సమానత్వం కోసం తపించిన ప్రజాస్వామ్యవాది పరిటాల రవీంద్ర' అని నారా లోకేశ్ ట్వీట్ చేసి నివాళులర్పించారు. టిడిపి ప్రధాన కార్యాలయంలోనూ, జిల్లా టిడిపి కార్యాలయాల్లో పరిటాల రవి చిత్రపటానికి పూలమాలల వేసి నివాళుర్పించారు. కొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహిందారు. సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించిన నేత పరిటాల అని ఫేస్‌బుక్‌లో పోస్టులు చేస్తున్నారు.



## పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం

శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల రవీంద్ర 18 వ వర్ధంతి వేడుకలను టిడిపి జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల రవి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మునిమడుగు చిన్న వెంకట రాముడు, మాజీ ఎమ్మెల్యే అల్లుడు శశిభూషణ్, మండల కన్వీనర్ సిద్ధయ్య నాయకులు హుజూర్ పోతిరెడ్డి, కన్నా స్వామి, షిఫారం శ్రీనివాసులు, జావిద్, ఖదీర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, నరేంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## లోకేశ్ పాదయాత్ర విజయవంతం చేయాలి

లోకేశ్ పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి కార్యకర్తలకు ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. లోకేష్ పాదయాత్ర ఉద్దేశించి మాట్లాడుతూ.. లోకేష్ పాదయాత్రకు మద్దతుగా వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన వెంట తామందరూ ఉన్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం కావాలని సఖినేటిపల్లిలో పూజలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 27 నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, రాజోలు, గన్నవరం నియోజకవర్గాల టిడిపి శ్రేణులు సఖినేటిపల్లి మండలం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎన్టీఆర్ లాగా లోకేశ్ ప్రభంజనం సృష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కాగుపాడులో ఇదేమి ఖర్మ కార్యక్రమం

ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామంలో మంగళవారం టిడిపి సీనియర్ నాయకుడు కడియాల రవి శంకర్ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పాతూరు విజయ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతానికి ఫ్లాష్ మాబ్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న యువగళం పాదయాత్రకు సంబంధించి విశాఖలోని ఆర్కే బీచ్ లో ఫ్లాష్ మాబ్ నిర్వహిందారు. మంగళవారం ఈ వేడుక అత్యంత వైభవంగా ఆకట్టుకుంది. జై తెలుగుదేశం జై జై నారా లోకేష్ అంటూ నినాదాలు చేశారు.

## వైసిపి పాలనకు చరమగీతం పాడాలి: రమేష్ కుమార్‌రెడ్డి



రాష్ట్రంలో వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని జమాల్ ఉల్లా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజల ఆదరాభిమానాలతో పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, మైనార్టీ నాయకులు అతావుల్లా, ఖాదర్ వలీ, వతన్ని స్వార్, హుస్సేన్, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చలికి గిరిజన గ్రామాలు గజగజ



ప్రముఖ పర్యటక కేంద్రమైన అరకులోయ పట్టణ పరిసర ప్రాంతంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం 9 గంటల వరకూ మంచు దట్టంగా కురిసింది. మంచు కారణంగా ఉదయం 7 గంటలు దాటిన సూర్యోదయం కాలేదు. మంచుతోపాటు చలిగాలుల ప్రభావంతో మండలంలోని చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. అరకులోయ పట్టణ పరిసర ప్రాంతంలో వారం రోజులుగా ఉష్ణోగ్రత కనిష్ట స్థాయికి పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ లాడుతున్నారు. చలి తీవ్రత అధికంగా ఉండడంతో ఉదయం సాయంత్రం గిరిజనులు చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. కాగా పూత దశలో ఉన్న మామిడి తోటలకు మంచు వల్ల నష్టం కలుగుతుందని ఆయా గ్రామాల గిరిజన రైతులు తెలిపారు. ఈనెల చివరి వరకు చలి తీవ్రత ఇలాగే కొనసాగుతుందని ఆయా గ్రామాల గిరిజనులు చెబుతున్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1958  కవితా కృష్ణమూర్తి జన్మదినం. భారతీయ సినీ జగత్తులో ఆమెది విలక్షణమైన గొంతు. మొత్తం 36 భాషల్లో పాడారు. అసలు పేరు శారద.

వసంతాల తెలుగుదేశం


చైతన్యరథం

బుధవారం, 25 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు




## ఉద్యోగులు జీతాలు అడగడం తప్పా?

ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వరు. డి ఏ ల చెల్లింపు ఊసే లేదు. అధికారులు, ఆర్థిక మంత్రి చివరకు సీఎం జగన్ కూడా ఉద్యోగుల మొర ఆలకించరు. ఉద్యోగ సంఘాల నేతలు గవర్నర్‌ను కలిసి సకాలంలో జీతాలు ఇప్పించమని అడగటం తప్పా? అందుకుగాను బ్రిటీష్ కాలం నాటి చట్టం బయటకు తీసి జీవో నెం 1 జారీ చేసినట్లు దశాబ్దాల క్రితం రూపొందించిన రోసాను బయటికి తీయాలా? దాని ఆధారంగా సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయరాదో తెలుపమంటూ నోటీసులు ఇవ్వడం. ఇవన్నీ జగన్ నిరంకుశ, నియంత పోకడలకు ఉదాహరణలుగా చెప్పుకోవాలి. జీతాలు లేదా మరేదైనా ఇచ్చినప్పుడే తీసుకోవాలట. అంతవరకు ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులు ఆకలితో అలమటించవలసిందేనట. గవర్నర్‌ని కలిసి సమస్య చెప్పుకున్నందుకు జగన్‌కు కోపం రాలేదు గాని తర్వాత మీడియాతో విషయాలు చెప్పటం వల్ల రాష్ట్ర పరువు బజారున పడిందని వాపోతున్నారట. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని దాని వల్ల లక్షల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రజలు కోడైకూస్తున్నారు. బటన్లు నొక్కి కోట్లు పందారం చేయడానికి అప్పులు చేస్తున్నారు కదా మరి ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడానికి కూడా ఎందుకు చేయరన్నది అందరూ అడుగు తున్న ప్రశ్న. తను చేసే తప్పులను ఎవరు ఏలెత్తి చూపరాదు. చూపారా, వేలు కట్ చేయడానికి బూజు దులిపి అస్త్రాలను బయటకు తీస్తున్నారు. జీవో నెం1 మాదిరిగా తొలిసారి రోసా నిబంధనలను ప్రయోగించి రికార్డు నెలకొల్పింది.

## ఉద్యోగ సంఘాల కీచులాటలు

జగన్ ప్రభుత్వం ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగటానికి ఉద్యోగ సంఘాల మధ్య అనైక్యత కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవాలి ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉంటే తిప్పలు తప్పవని గ్రహించిన సర్కార్ వారి మధ్య చిచ్చు పెట్టి విడగొట్టేసింది గతంలో ఎన్నో సార్లు ఒకటిగా ప్రభుత్వాలపై ఉద్యమించిన ఉద్యోగ సంఘాలు ఇప్పుడు వాళ్లలో వాళ్ళు కీచులాడుకుంటున్నారు.అభిప్రాయ భేదాలు ఉండటంలో తప్పులేదు. ఒక సంఘం గవర్నర్ కలిసింది ఉద్యోగుల కోసమే కదా. ప్రభుత్వానికి ఈ విషయం మింగుడు పడక రోసా నిబంధనల సాకుతో గుర్తింపును రద్దు చేస్తామనడం తప్పు కాదా? దానిని ఖండించాల్సింది పోయి ఒకరినొకరు విమర్శించుకుంటే నష్టపోయేది తామేనన్న విషయం ఉద్యోగులు గుర్తిస్తే మంచిది.

## నాడు యంగ్ టర్క్ చంద్రశేఖర్ నేడు యంగ్ పొలిటికల్ హీరో లోకేష్




శ్రీనివాస ప్రసాద్

పాదయాత్ర అనేది రాజకీయాలలో అధికారం చేజిక్కించుకునేందుకు ఒక విజయవంతమైన ఫార్ములా. ఈ విషయం ఎన్నో సందర్భాలలో నిరూపితం అయింది. నాలుగు దశాబ్దాల క్రితం నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయాలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. టీడిపి ఆవిర్భావంతో గాడ్ ఫాదర్ రాజకీయాల సంస్కృతికి అడ్డు కట్టపడింది. ప్రజలు కోరుకుంటేనే, ప్రజాభిమానం పొందితేనే అధికారం అనే సంప్రదాయం రూపుదిద్దుకున్నది. మొన్న ఎన్టీఆర్, నిన్న చంద్రబాబు నాయుడు ఇదే విషయాన్ని నిరూపించారు. నేడు లోకేష్ వంతు వచ్చింది. తాత, తండ్రి బాటలో ప్రజలతో మమేకం అయ్యేందుకు లోకేష్ ఈ నెల 27వ తేదీనుంచి సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. లోకేష్ పాదయాత్ర తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇవ్వటంతో పాటు దేశ రాజకీయాలలో కీలక మలుపు అయ్యే అవకాశముంది. అంతేగాక లోకేష్ పాదయాత్రకు కార్యాచరణ ప్రకటించగానే డిపిటి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. రానున్న ఎన్నికలలో విజయం తథ్యం అన్న భరోసా ప్రతి ఒక్కరిలోనూ కానవస్తోంది. దేశ, రాష్ట్ర చరిత్రలు పరిశీలించినా పాదయాత్ర ద్వారా రాజకీయ పార్టీలు అధికార పీఠం అధిరోహించిన సందర్భాలెన్నో కాన వస్తాయి. 1930 లో మహాత్మాగాంధి దండి మార్చ్, 1933-34 లో అంటరానితనానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం 1951 లో భూదానోద్యమం లో భాగంగా వినోభాభావే తెలంగాణ నుంచి బోధగయ వరకు పాదయాత్ర జరిపారు. 1986 లో రామన్ మెగసెసే అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్ రాజస్థాన్ గ్రామాలన్నీ కాలినడకన కలియ తిరిగారు. 2007లో పీవీ రాజగోపాల్ దాదాపు 25వేలమంది భూనిర్వాసితుల కోసం గ్వాలియర్ నుంచి డిల్లీ వరకు పాదయాత్ర జరిపారు. ఈ యాత్రలనీ ఏదో ఒక నిర్దిష్టలక్ష్యం కోసం జరిపినవే. అయితే ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తూ మొట్ట మొదటిసారిగా సుదీర్ఘ పాదయాత్ర జరిపింది మాత్రం చంద్రశేఖర్. 1983 వ సంవత్సరం జనవరి 6వ తేదీ నుంచి జూన్ 25 వ తేదీవరకు చంద్రశేఖర్ పాదయాత్ర నిర్వహించారు. కన్యాకుమారి నుంచి డిల్లీలోని రాజ్ ఘాట్ వరకు దాదాపు 4,260 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర జరిపారు. అనంతరం 1990లో చంద్రశేఖర్ ప్రధాని అయ్యారు. నాడు యంగ్ టర్క్ బృందంలో చంద్రశేఖర్ సభ్యునిగా వున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సైతం 2014 ఎన్నికల ముందు 'వస్తున్నా మీకోసం' పేరుతో 208 రోజుల పాటు పాదయాత్ర నిర్వహించారు.తాజాగా రాష్ట్రంలో అదే తరహా పరిస్థితులు నెలకొని వున్నాయి. ఈ స్థితిలో లోకేశ్ యువగళం పేరుతో తలపెట్టిన పాదయాత్ర టిడిపిని అధికార తీరానికి చేరుస్తుందనటంలో సందేహంలేదు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గుంతలు కనిపించకూడదు అని ప్రతి సమీక్షలో అవే మాటలు. గత ఏడాది ఇచ్చిన టార్గెట్ ఏమైంది? ఎంత నిధులు ఖర్చు పెట్టారు? పంచాయితీ రాజ్, స్టేట్ హైవే ఎన్ని కిలోమీటర్ల రోడ్లు వేశారు? ఎన్ని గుంతలు పూడ్చారు? - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## దళిత మంత్రులు బహిరంగ చర్చకు రావాలి: ఆనందబాబు

సబ్ ప్లాన్ అమలుపై దుష్ప్రచారం చేయకుండా, వాస్తవాలు చెప్పే ధైర్యముంటే, దళిత మంత్రులు బహిరంగ చర్చకు రావాలిని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సవాలు విసిరారు. ఎస్సీఎస్టీల ఓట్లతో అధికారం దక్కించుకున్న జగన్, వారికి అమలుచేయాల్సిన సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లిస్తున్నదికాక, సిగ్గులేకుండా సబ్ ప్లాన్ అమల్లో రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమవర్గాలకు జరుగుతున్న అన్యాయంపై, దళిత, గిరిజన మంత్రులు నోరెత్తలేని దుస్థితిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పదేళ్లక్రితం అమల్లోకి వచ్చిన ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గడువుని జగన్ సర్కారు మొక్కుబడిగా పొడిగించిందన్నారు. ఈ ప్రభుత్వం సబ్ ప్లాన్ గడువు పొడిగించకపోయినా, టీడీపీ ప్రభుత్వం రాగానే ఆపని చేసేది. ఊరికే గడువులు పొడిగిస్తే ఉపయోగం లేదు.. సబ్ ప్లాన్ అమలు కచ్చితంగా జరిగేలా చూడాలని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

దళిత, గిరిజనులకు జగన్ ఏంచేశాడో ఆయా వర్గాల మంత్రులు చెప్పగలరా? జగన్ ప్రభుత్వంలో ఒక్కశాతం కూడా సబ్ ప్లాన్ అమలుకాలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం పకడ్బందీగా సబ్ ప్లాన్ అమలుచేసిందన్నారు. దళిత, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి చంద్రబాబు విరివిగా సబ్ ప్లాన్ నిధులు వెచ్చించారన్నారు. జగన్ ఊరికే పైకి మాత్రం కులాలు, మతాలు లేవు, అందరూ సమానమే అంటుంటాడు. కులాల మధ్య సామాజిక అంతరాలు ఉండబట్టే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు, ప్రత్యేక రాయితీలు లభించాయన్నారు. అవికాక ఆర్థిక, విద్యాపరమైన అంశాల్లో పాలకులు, ప్రభుత్వాలు అదనపు నిధులు కేటాయించి, ఎస్సీఎస్టీలను వృద్ధిలోకి తీసుకురావాలన్నదే రాజ్యాంగం కాన్సెప్ట్ అన్నారు.

## తాపి కార్మికుల మద్దతు కోరిన వలవల బాబ్జి

పెంటపాడు, రామచంద్రపురం గ్రామాల్లో తాపీ పనిచేస్తున్న కార్మికులతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వలవల బాబ్జి కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని టీడీపీకి మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. కార్యక్రమంలో పాతూరి రాంప్రసాద్ చౌదరి, కిలపర్తి వెంకట్రావ్, వాసా గణపతి, గారపాటి భాస్కరరావు తదితరులు వున్నారు.

## వైసిపి పాలనలో టిటిడి అపవిత్రం: పంచుమర్తి అనురాధ



వైసీపీ పాలనలో పవిత్రమైన టీటీడీ కుంభకోణాల మయంగా మారిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి అనురాధ ఆరోపించారు. ఆమె మీడియాతో మాట్లాడారు. "శ్రీవాణి ట్రస్టుపై వైసిపి నేతలు గుమ్మడికాయ దొంగల్లా భుజాలు తడుము కుంటున్నారు. శ్రీవాణి ట్రస్టుకు వచ్చిన రూ. 650 కోట్లు నిధులు ఏమయ్యాయి? ఎక్కడెక్కడ ఆలయాలు కట్టారో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా? రూ.3096 కోట్ల బడ్జెట్‌లో దేనికి ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో స్పష్టత లేదన్నారు. భక్తులు ఇచ్చే విరాళాల లెక్కలు ఇంతవరకు ఎందుకు చెప్పలేదు? రూ. 150 ఉన్న గది అద్దె రూ. 1700, రూ. 25 ఉన్న లడ్డు రూ. 100కి పెంచారని దుయ్యబట్టారు. ఈ డబ్బులన్నీ ఎవరు స్వాహా చేస్తున్నారు?. టీటీడీ బోర్డు సభ్యుల్లో సగం మంది క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్నవారే అని అన్నారు. జగన్ అబ్దుల్ కలాం కంటే గొప్పవాడా? టీటీడీ రూల్స్ పాటించరా? టిడిపి జీసీలకు టీటీడీ ఛైర్మన్ ఇస్తే జగన్ తన సొంత బాబాయ్‌కి కట్టబెట్టారన్నారు. నర రూప రాక్షసి రోజా నోటికి అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతోందని విమర్శించారు. తిరుమల దర్శనానికి వెళ్లి చంద్రబాబును బూతులు తిట్టడానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలోనే తిరుమల పవిత్రత, అభివృద్ధికి పెద్ద పీట వేశామన్నారు. తిరుమలలో నిత్య అన్నధానం, 3 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్, స్విమ్స్, బర్డ్ యూనివర్సిటీల ఏర్పాటు టీడీపీ ఘనతే అన్నారు. తెలుగు గంగ నీరు తిరుమలకు ఇచ్చిన ఘనత టీడీపీదేనని చెప్పారు.

## 'యువగళం' విజయవంతం కోసం మోకాళ్లపై ఇంద్రకీలాద్రి మెట్లు ఎక్కిన సాయి కల్యాణి



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి మంగళవారం మోకాళ్లపై విజయవాడలోని ఇంద్రకీలాద్రి మెట్లు ఎక్కారు. అనంతరం కనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, అంగన్వాడీ విభాగం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు ఉదయశ్రీ, టీడీపీ నాయకులు పెందుర్తి శ్రీకాంత్, మహిళలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా పూర్తిఅవ్వాలని కోరుకుంటూ మోకాళ్లపై ఇంద్రకీలాద్రి మెట్లు ఎక్కి మెట్లపూజ చేశామన్నారు.

## అభిమానం





టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న యువగళం పాదయాత్రకు సంబంధించిన లోగోను తన సొంత వాహనానికి స్టిక్కరింగ్ వేయించుకుని తన అభిమానాన్ని చాటుకున్న నెల్లూరు జిల్లా నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన ముత్తినేని రవీంద్ర....




యువగళం పాదయాత్రకు మద్దతుగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సంఘీభావ యాత్రలో పాల్గొన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, తెనాలి శ్రావణ్ కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఇండియన్ ఆర్మీని, ప్రజలను, దేశాన్ని కాంగ్రెస్ అవమానపరుస్తోంది. రాహుల్ జోడో యాత్ర దేశ ఐక్యతను దెబ్బతీయడమే. దేశాన్ని కాపాడే బలగాలపట్ల వారికి నమ్మకం లేదు.

-గౌరవ్ భాటియా, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి

# జీవిత చరిత్రలు, ఆత్మకథలు చదవండి: యువతకు మోదీ పిలుపు



మరింత అధికంగా అధ్యయనం చేయాలని యువతరానికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అధ్యయనం ద్వారా స్ఫూర్తిని పొందేందుకు జీవిత చరిత్రలు, ఆత్మకథలు చదవాలని ప్రధాని నరేంద్ర మోదీ వారిని కోరారు. "మరింత ఎక్కువగా చదవండి, కానీ మీకు అవకాశం దొరికితే జీవిత చరిత్రలు, ఆత్మకథలు చదవండి. ఈ పుస్తకాలు మీకు స్ఫూర్తినిస్తాయి. మీరు వాటిని మీ జీవితంలోఅమలు చేయవచ్చు"నని ఆయన చెప్పారు.ఇతర ప్రాంతాలు, ప్రదేశాలు లేదా వ్యక్తులను సందర్శించినప్పుడల్లా విషయాలను జాగ్రత్తగా గమనించాలని, నోట్స్ రాసుకోవాలని కూడా ప్రధాని వారికి సూచించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో యువతరంతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. వారి ఆకాంక్షల గురించి కూడా విన్నారు. విద్యార్థులు, యువతతో మమేకమై నేతాజీలోని గుణాలను వారి జీవితాల్లో పొందుపరుచుకోవాలని కోరారు. ప్రధాని మోదీ ప్రసంగమంతా యువతరంలో స్ఫూర్తినింపే విధంగా ఉన్నది. ఆయన ప్రసంగంలో ప్రధానంగా యువతరం అధ్యయనం, అవగాహన, ఆచరణల్లో ఉన్న ప్రాముఖ్యతలున్నాయి. 'ఇంతకుముందు మేము ఈ గొప్ప వ్యక్తుల పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటును సందర్శించి మా నివాళు లర్పించేవాళ్లం. అక్కడి నుంచి ఈ గొప్ప వ్యక్తుల పుట్టినరోజుల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న యువకులను పిలవాలనే ఆలోచన వచ్చిం'దని మోదీ చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఓ యువకుడు మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన తర్వాత భిన్నత్వంలో ఏకత్వం గురించి తెలుసుకున్నామని, గొప్ప వ్యక్తులు దేశ రాజ్యాంగాన్ని రూపొందిం చిన పార్లమెంటు మెట్ల మీద నడవడం మాకు గర్వకారణమని అన్నారు.

## సాంకేతిక లోపంతో తిరిగివచ్చిన విమానం



తిరువనంతపురం నుంచి ఒమన్‌లోని మస్కట్‌కు మంగళవారం బయలుదేరిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఆన్-బోర్డ్ కంప్యూటర్ సిస్టమ్‌లో సాంకేతిక లోపం కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి వచ్చింది. కేరళ రాష్ట్ర రాజధాని నుంచి ఉదయం 8.30 గంటలకు బయలుదేరిన విమానం సాంకేతిక లోపాన్ని పైలట్లలో ఒకరు గమనించడంతో ఉదయం 9.17కు అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరిగి తీసుకొచ్చారు.

## రోజుకు రూ.60 లక్షల కర్ణాటక సరిహద్దు ఫీజు

మహారాష్ట్రతో సరిహద్దు వివాదంపై సుప్రీం కోర్టులో కేసును విచారించేందుకు ముకుల్ రోహత్గీ సహా సీనియర్ న్యాయవాదుల బృందానికి కర్ణాటక ప్రభుత్వం రోజుకు రూ.59.9 లక్షల ప్రొఫెషనల్ ఫీజుగా నిర్ణయించింది. సరిహద్దు వివాదంపై కర్ణాటకకు వ్యతిరేకంగా మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఒరిజినల్ దావా (నంబర్ 4/2004)లో సుప్రీంకోర్టు ఎదుట కర్ణాటకకు ప్రాతినిధ్యం వహించడానికి న్యాయ బృందానికి నిబంధనలు, వృత్తిపరమైన రుసుమును నిర్ణయించినట్లు లా డిపార్ట్‌మెంట్ ఆర్డర్ పేర్కొంది. జనవరి 18వ తేదీ ఉత్తర్వుల ప్రకారం, సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీకి సుప్రీంకోర్టుకు హాజరైనందుకు రోజుకు రూ. 22 లక్షలు, కాన్ఫరెన్స్, ఇతర పనుల కోసం రోజుకు రూ. 5.5 లక్షలు చెల్లించాలి.

## హైకోర్టు అసంతృప్తితో కార్మికుల ఆస్తులు అటాచ్

హింసాకాండలో ప్రజా ఆస్తులకు నష్టం కలిగించినందుకు సంబంధించి రికవరీ ప్రక్రియలో భాగంగా 248 మంది నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) కార్యకర్తల ఆస్తులను అటాచ్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం కేరళ హైకోర్టుకు తెలియజేసింది. మలప్పురం జిల్లాలో అత్యధికంగా 126 ఆస్తులు రెవెన్యూ రికవరీలు జరిగాయని హైకోర్టులో దాఖలు చేసిన యాక్షన్ టేకన్ రిపోర్టులో హోం శాఖ పేర్కొంది.

## ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మధ్య ఎటువంటి సమస్య లేదు

ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నంతమాత్రాన పరస్పరం దాడులు చేసుకుంటున్నారని అర్థం కాదని, కొందరు అంచనా వేస్తున్నట్లు 'మహాభారతం' జరుగుతోందనుకోనక్కరలేదని న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. రిజిజు మాట్లాడుతూ, తమ మధ్య ఎటువంటి సమస్య లేదని నొక్కి చెప్పారు. చర్చ జరగకపోతే అది ఎలాంటి ప్రజాస్వామ్య మని ఆయన ప్రశ్నించారు.

## కాంగ్రెస్ డీఎన్ఏ పాకిస్తాన్‌కు అనుకూలం

సర్జికల్ స్ట్రైక్స్‌పై కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తీవ్రంగా తప్పుపట్టారు. ఈ అంశంలో కేంద్రం అబద్ధాలు చెబుతోందంటూ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే 'కాంగ్రెస్ డిఎన్ఏ పాకిస్థాన్‌కు అనుకూలమైన'దని శివరాజ్ పేర్కొన్నారు. సాయుధ బలగాల నైతికతను తగ్గించే పాపానికి కాంగ్రెస్ పాల్పడుతోందని విమర్శించారు. జమ్మూ కశ్మీర్‌లో భారత్ జోడో యాత్ర సందర్భంగా బహిరంగ సభలో ప్రసంగించిన మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ సర్జికల్ స్ట్రైక్స్ గురించి ప్రశ్నించారు. శ్రీనగర్ నుంచి ఢిల్లీకి తమ సిబ్బందిని తరలించాలన్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) అభ్యర్థనను కేంద్రం అంగీకరించలేదని, పుల్వామాలో 2019లో ఉగ్రదాడికి 40 మంది సైనికులు ప్రాణత్యాగం చేశారని దిగ్విజయ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలు పెద్ద రాజకీయ వివాదానికి దారితీసినందున, కాంగ్రెస్ వాటికి దూరంగా ఉంది. కాగా, 'కొన్నిసార్లు వారు రాముడి ఉనికికి రుజువు, రామసేతు రుజువు కోసం అడుగుతారు. దిగ్విజయ్ సింగ్ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వెంట నడుస్తూ సర్జికల్ స్ట్రైక్ రుజువు కావాలని అడిగా'రని చౌహాన్ తెలిపారు. దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ నుంచి సమాధానం కోరుతూ చౌహాన్, 'ఇది ఎలాంటి భారత్ జోడోయాత్ర? తుక్డే తుక్డే గ్యాంగ్ మీతో కవాతు చేస్తోంది. సాయుధ బలగాల నైతికత తగ్గుతోంది. రాహుల్ గాంధీ కూడా సాయుధ బలగాలపై ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇది దేశభక్తి కాద'ని పేర్కొన్నారు. దిగ్విజయ్ వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమైనవని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విట్టర్‌లో స్పష్టంచేశారు.

## ఒంటెల బృందంలో మహిళా సిబ్బంది

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)కు చెందిన ఒంటెల బృందం న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్ పూర్తి దుస్తుల రిహార్సల్ సమయంలో కర్తవ్య మార్గం గుండా వెళుతుంది. తొలిసారిగా, ఈ ఏడాది రిపబ్లిక్ డే పరేడ్‌లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఒంటెల బృందంలో మహిళా సిబ్బంది భాగం కానున్నారు. అలాగే, పాతకాలపు బ్రిటీష్ 25 మిమీ పౌండర్ గన్‌లను భర్తీచేసే 105 మిమీ ఇండియన్ ఫీల్డ్ గన్స్ (ఐఎఫ్‌జి)ని ఉపయోగించి పరేడ్ సమయంలో ఉత్సవ 21-గన్ సెల్యూట్ ఇస్తారు. పెరేడ్ ప్రారంభానికి ముందు జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచడం ద్వారా మరణించిన అమర వీరులకు నివాళులర్పించడంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి నాయకత్వం వహిస్తారు.

## నామినేటెడ్ సభ్యులే ముందు ప్రమాణం



సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు, మార్షల్స్ భారీగా మోహరించిన నేపథ్యంలో ఢిల్లీ మునిసిపల్ హౌస్ (ఎంసీడీ) మంగళవారం తిరిగి సమావేశమైంది. ఒకపక్క ఆప్ సభ్యులు ఎన్ని అభ్యంతరాలు, వ్యతిరేకత వ్యక్తంచేస్తున్నప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులే మొదట ప్రమాణం చేశారు.ఆప్ సభ్యులు 'సిగ్గు సిగ్గు' అని నినాదాలు చేయడంతో ఎన్నికైన ప్రతినిధుల ముందు ప్రిసైడింగ్ అధికారి సత్య శర్మ నామినేటెడ్ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆప్ కౌన్సిలర్ ముఖేష్ గోయల్ కూడా ముందుగా నామినేటెడ్ సభ్యులు ప్రమాణస్వీకారం చేయడాన్ని వ్యతిరేకించారు. నామినేటెడ్ సభ్యులు ప్రమాణాలు ముగిసిన తర్వాత 'జై శ్రీరామ్, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

> కొవిడ్ బూస్టర్ డోసు వేయించుకున్న తర్వాత చనిపోతానేమో అన్నంత బాధనిపించింది. మొదటి డోసుతో అంతగా ఇబ్బంది అనిపించలేదు. రెండో డోసు తర్వాత చాలా ఇబ్బంది పడ్డాను.
>
> \- ఎలాన్ మస్క్



# టిడిపి కువైట్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కువైట్లో ఎన్నారై టిడిపి కువైట్ ఘనంగా నిర్వహించారు. కువైట్లోని ఫర్వానియా ఏరియాలో అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్ నాయుడు అధ్వర్యములో జరిగిన ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, నారా, నందమూరి అభిమానులు తరలివచ్చారు. గల్ఫ్ ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర రావు, కువైట్ గల్ఫ్ కౌన్సిల్ మెంబర్ కోడూరి వెంకట్, కువైట్లో తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకులు యెనిగళ్ళ బాలకృష్ణ, కువైట్లో రెండు కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు రహ మతుల్లా, షేక్ బాషా, ప్రధాన కార్య దర్శి వేగి వెంకటేష్ నాయుడు, గవర్నరేట్ కో-ఆర్డినేటర్స్ ఈడుపుగంటి దుర్గా ప్రసాద్, ముస్తాక్ ఖాన్, తెలుగుయువత అధ్యక్షులు కాపెర్ల వంశీ కృష్ణ, నరేష్ సన్నపనేని, మైనార్టీ నాయకులు షేక్ చాన్ బాషా, చిన్నా రాజా, మల్లికార్జున యాదవ్, మంచూరి శివ, కొల్లి ఆంజనేయులు, గుండయ్య నాయుడు, శివ మద్దిపట్ల, షేక్ అర్షద్ మొదలుగున వారు పాల్గొని కేక్ కట్ చేసి లోకేష్కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. యువగళం పేరుతో లోకేష్ పాదయాత్రకు సంఘీబావం తెలియచేస్తూ మద్దతుగా కువైట్లో కూడా పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలియచేశారు.

## కాలిఫోర్నియాలో కాల్పులు: ఏడుగురు మృతి

శాన్ మాటియో కౌంటీ: అత్యంత ఆధునిక జీవితానికి ప్రతీకగా నిలిచే అమెరికాలో కాల్పుల ఘటనలు సర్వసాధారణమయ్యాయి. ఈ కాల్పులకు హేతువేమిటో కానరావడంలేదు. కాల్పులకు పాల్పడుతున్న వారు పదుల సంఖ్యలో జనాన్ని కాల్చి చంపేసి ఆ తరువాత తమను తాము కాల్చేసుకుంటున్నారు.గుడుంకవ్యాన్‌లో శవమై కనిపించాడు. సోమవారం మధ్యాహ్నం మరోవ్యక్తి జరిపిన కాల్పుల్లో మరో ఏడుగురు మృతిచెందారు. కాలిఫోర్నియాలో ఒక దుండగుడు జరిపిన కాల్పుల్లో పదిమంది హతులైన ఘటన జరిగి వారం రోజులు కాకముందే అదే కాలిఫోర్నియాలోని శాన్ మాటియో కౌంటీలో సోమవారం మధ్యాహ్నం ఏడుగురు హతుల య్యారు. మూడు రోజుల్లో రాష్ట్రంలో రెండవ సామూహిక కాల్పులు జరిగినట్లు షెరీఫ్ కార్యాలయం తెలిపింది. మధ్యాహ్నం 2:20 గంటల ప్రాంతంలో కాల్పులు జరిగాయి. స్థానిక సమయం హైవే 92, హాఫ్ మూన్ బే నగర పరిమితులకు సమీపంలోని శాన్ ఫ్రాన్సిస్కోకు దక్షిణాన 30 మైళ్ల దూరంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరో వ్యక్తిని స్టాన్‌ఫోర్డ్ మెడికల్ సెంటర్‌కు తరలించారు.హాఫ్ మూన్ బేలోని 67 ఏళ్ల జావో చున్లీ అనే అనుమానితుడు పార్కింగ్ స్థలంలో కనిపించాడని శాన్ మాటియో పోలీసులు తెలిపారు.



## లండన్, కోవెంట్రీ నగరాల్లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ జన్మదిన వేడుకలు లండన్ నగరంలోని హౌన్స్లో పట్టణంలో ఎన్ఆర్ఐ టిడిపి యుకే అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ టిడిపి యుకే ప్రెసిడెంట్ పోపూరి వేణు మాధవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కోవెంట్రీ నగరంలో యూకె టీడీపీ వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ నెల 27న ప్రారంభం కాబోతున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ సంఘీభావంగా ఎన్ఆర్ఐ టిడిపి యుకే శ్రేణులు పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సభాకార్యక్రమం నిర్వహించబడింది. సభా ప్రాంగణం ' సైకో పోవాలి సైకిల్ రావాలి ' అనే నినాదంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమం లో పలువురు ఎన్నారై టీడీపీ కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూరుకుపోయిన అంధకారం తొలగిపోయి అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబు మళ్ళీ సీఎం అవ్వాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ యూకే నేతలు, కిరణ్ పరచూరి, ప్రసన్న నాదెండ్ల ,సురేష్ కోరం, శ్రీనివాస్ పాలడుగు, నవీన్ జవ్వాడి, సుందర్ రాజు మల్లవరపు, మేరీ కల్పన,భాస్కర్ అమ్మినేని, అమర్నాథ్ మన్నే , కుమార్ నిట్టల తదితరులు పాల్గొన్నారు



## తాలిబన్ల పాలనను సమీక్షిస్తున్న అమెరికా


వాషింగ్టన్: ఆఫ్ఘనిస్థాన్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్న నేపథ్యంలో తాలిబాన్ పాలనతో అమెరికా తన విధానాన్ని అమెరికా సమీక్షిస్తోంది. తాలిబన్ల అరాచకంపై నిర్ణయం తీసుకోవాలని మిత్రపక్షాలు, భాగస్వామ్య పక్షాలు అమెరికాపై ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి నెడ్ ప్రైస్, సోమవారం విలేకరులకు ఈ విషయం వెల్లడించారు. 2021 ఆగస్టు నుంచి 1.1 బిలియన్ డాలర్ల సహాయాన్ని అమెరికా అందజేస్తోంది. ఇటీవలి వారాల్లో, నెలల్లో తాలిబాన్ నుంచి తాము ఆశించిన విధంగా మానవహక్కుల పరిరక్షణ ఉండడం లేదని. క్రూరశాసనాలు, అసహ్యకర చర్యల నేపథ్యంలో తాలిబాన్‌తో తమ విధానాన్ని సమీక్షిస్తున్నామనిని ప్రైస్ విలేకరులతో అన్నారు.



## ఉక్రెయిన్‌కు ట్యాంకులు: జర్మనీకి పోలాండ్ వినతి

వార్సా (పోలాండ్):ఉక్రెయిన్‌కు ట్యాంకులను పంపేందుకు జర్మనీని పోలాండ్ అనుమతించవలసిందిగా జర్మనీని కోరింది. పోలిష్ ప్రధాన మంత్రి మాటియుస్జ్ మొరావికీ సోమవారం ఈ విషయాన్ని తెలిపారు. ఏట్యాంకుల సరఫరా కోసం సంసిద్ధత వ్యక్తంచేసే దేశాల కూటమిని నిర్మించేందుకు పోలాండ్ కృషిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ విషయంలో జర్మనీ నుంచి అనుమతి లేకపోయినా వార్సా తన సొంత నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## జసిందా ఆర్డెర్న్ రేపు రాజీనామా



వెల్లింగ్టన్: లేబర్ పార్టీ శాసనసభ్యులు క్రిస్ హిప్‌కిన్స్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి ఆదివారం ఏకగ్రీవంగా ఓటు వేశారు. బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వామపక్షాలకు ప్రపంచ ఐకాన్‌గా ఉన్న ఆర్డెర్న్ రాజీనామా చేస్తున్నానని గురువారం ఆమె చెప్పడం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సౌందర్య సాధనాలతో తాత్కాలికంగా ఆకర్షణ పెరిగేది వాస్తవమే కానీ, వాడకం మితిమీరితే చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతాం. వీటి తయారీలో ఉపయోగించే రసాయనాలు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి.



# ఆన్‌లైన్‌లో చూసి రూ.60లక్షల ప్యాకేజీ

లాక్‌డౌన్‌తో చాలామంది జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. అయితే చాలామంది లాక్‌డౌన్‌నూ అనుకూలంగా మలుచుకుని సక్సెస్ సాధించారు. అలాంటి వారే గుంటూరుకు చెందిన రావూరి పూజిత కూడా. యూట్యూబ్‌లో పాఠాలు విని గూగుల్‌లో రూ.60 లక్షల ప్యాకేజీని సొంతం చేసుకుంది. ఆమె విజయంపై మాట్లాడుతూ 'బీటెక్ మొదటి సంవత్సరంలో లాక్‌డౌన్ మొదలైంది. దాంతో కళాశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేకుండా పోయింది. కాలేజీ వాళ్లు ఆన్‌లైన్లో చెప్పే పాఠాలని వినేదాన్ని. ఆన్‌లైన్ క్లాసులు అర్థం కాకపోతే యూట్యూబ్ వీడియోలను చూసి కోడింగ్‌పై పట్టు సాధించా. ఏ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయినా కోడింగ్ నుంచే ఎక్కువ ప్రశ్నలు సంధిస్తుంది కాబట్టి దానిపై పట్టుకోసం చాలా వెబ్‌సైట్లు చూసేదాన్ని. ఖాళీ సమయాల్లో ఉద్యోగం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకున్నా. రోజులో సగం సమయం ఆన్‌లైన్ క్లాసులు వింటే, తక్కిన సమయంలో ఆన్‌లైన్‌లో సొంతంగా నేర్చుకొనేదాన్ని. నాకు నేనే పరీక్ష పెట్టుకునేదాన్ని. ఎక్కడ తప్పులు చేస్తున్నానో తెలుసుకునే దాన్ని. లీట్‌కోడ్, కోడ్ షెఫ్, ప్రెప్‌బైట్స్, బైనరీ సెర్చ్‌డాట్‌కాం వంటి సైట్లలో కోడింగ్, ఇతర అంశాలు బాగా ఉండేవి. టైం మేనేజ్‌మెంట్ నేర్చుకొని ఆన్‌లైన్ అసెస్‌మెంట్లు, ఇంటర్వ్యూలు సాధన చేశా. తరచూ మాక్ ఇంటర్వ్యూలకు హాజరయ్యేదాన్ని. ఆన్‌లైన్‌లో సీనియర్లతో మాట్లాడి వాళ్ల అనుభవాలు తెలుసుకునేదాన్ని' అని చెప్పుకొచ్చింది.

### వాస్తవాలు

గూగుల్, అడోబ్, అమెజాన్ సంస్థల్లో కొలువులు సాధించడం సంతోషంగా అనిపించింది. కాకపోతే అమెజాన్, అడోబ్ కంపెనీల్లో వార్షిక ప్యాకేజీ రూ.45 లక్షలు ఉండటంతో రూ.60 లక్షల ప్యాకేజీతో గూగుల్ అవకాశాన్ని ఎంచుకున్నా. ఉద్యోగంలో బాగా గుర్తింపు, పట్టు తెచ్చుకున్నాక ప్రజలకు ఉపయోగపడే ప్రొడక్ట్స్‌కు రూపకల్పన చేయాలనేది నా లక్ష్యం.

– రావూరి పూజిత





### ప్రశ్న సమాధానం

## ప్రీ మెచ్యూర్ డెలివరీకి కారణాలివే


మన చుట్టుపక్కల, మన ఇళ్లలోనో ఎక్కడ విన్నా ప్రసవం అయ్యారంటే ఎక్కువగా ప్రీ మెచ్యూర్ డెలివరీలే అవుతున్నాయి. అయితే దీనికి సంబంధించి ఆందోళనను ఎదుర్కొనే గర్భిణుల్లో నెలలు నిండకుండానే ప్రసవాలు జరిగే ప్రమాదముందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకుల అధ్యయనంలో తేలింది. డెలివరీకి గర్భిణీ మానసిక స్థితి కచ్చితంగా ప్రభావితం చేస్తుందని వారు స్పష్టం చేశారు. "నలుగురిలో ఒకరు ఆందోళనను ఎదుర్కొంటారు. ప్రసవ సమయంలో తీవ్ర ప్రభావం చూపించవచ్చు. అమెరికాలోని డెన్వెర్, లాస్ ఏంజిలిస్ ప్రాంతాల్లో మొత్తం 196 మంది గర్భిణులపై అధ్యయనాన్ని నిర్వహించాం. వీరిలో తొలి, మూడో త్రైమాసికాల్లో ఆందోళన స్థాయులను పరిశీలించాం" అని పరిశోధకులు స్పష్టం చేశారు.

## కొత్తిమీర అన్నం వెజిటేరియన్స్‌కి స్పెషల్

కొత్తిమీర అన్నం వెజ్ బిర్యానీలాంటి ఆహారం. ఇది ఎంతో రుచికరంగా ఉండటంతోపాటు ఆరోగ్యానికి ఎంతో మంచిది. బియ్యంతోపాటు కొత్తిమీర, టమోటాలు, ఇతర పదార్థాలతో తయారుచేసే ఈ రిసిపీలో పోషకాలు పుష్కలంగా వుంటాయి. పైగా దీని తయారీ విధానం చాలా సులభం కావడంతో తక్కువ సమయంలోనే ముగించుకోవచ్చు. ముఖ్యంగా వెజిటేరియన్స్ వారికైతే ఈ భోజనం ఎంతో శ్రేయస్కరం. మరి దీని తయారీకి కావాల్సిన పదార్థాలు

### హెల్దీ ఫుడ్

- రెండు కప్పులు బియ్యం
- ఒక పెద్ద కట్ట కొత్తిమీర
- 4 లేదా 6 పచ్చిమిర్చి
- కొద్దిగా అల్లం
- ఆరు రెబ్బలు వెల్లుల్లి
- 2 లేదా 3 టమోటాలు
- తగినంత ఉప్పు
- 2 టీ స్పూన్స్ నెయ్యి
- 6 లేదా 7 లవంగాలు
- 2 లేదా 3 యాలక్కాయలు
- 2 ముక్కలు దాల్చిన చెక్క



### హెల్ప్ డెస్క్

## కాబోయే అమ్మలూ ఆహార జాగ్రత్తలు తప్పనిసరి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బీఎమ్ఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వుల్ని తీసుకోవాలి.

## చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

కొండగట్టు అంజన్న స్వామి అంటే నాకెంతో నమ్మకం. కొండగట్టు నాకు పునర్జన్మను ఇచ్చింది. గతంలో ఒకసారి నాకు ప్రాణగండం ఉందని తెలియగానే కొండగట్టు వచ్చి ఆంజనేయస్వామిని దర్శించుకున్నాను.

- పవన్ కళ్యాణ్





**26**

రవితేజ నటిస్తోన్న రావణాసుర గ్లింప్స్ వీడియోను జనవరి 26న లాంఛ్ చేయనున్నట్టు మేకర్స్ తెలియజేశారు.



### ఎన్ని విమర్శలొచ్చినా స్వీకరిస్తా కానీ

ఇటీవల కాలంలో మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న విమర్శలపై నాయిక రష్మిక తాజాగా నోరు విప్పింది. "నాపై ఎన్ని విమర్శలొచ్చినా తీసుకుంటా. పట్టించుకోను. కానీ, ఇప్పుడా విమర్శల వల్ల నా కుటుంబం కూడా ప్రభావితమవుతోంది. ఎందుకంటే తన కూతురు గురించి మీడియాలో పదే పదే రకరకాల వార్తలు వినిపిస్తుంటే ఏ తల్లిదండ్రులైనా ఆందోళన చెందుతారు. మా ఇంట్లో వాళ్లు కూడా అప్పుడప్పుడు పిలిచి 'ఏంట్రా నీపై ఇలా వార్తలొచ్చాయి. మేము చూశాము. నిజమా' అని అడుగుతుంటారు. మా చెల్లి కూడా అప్పుడప్పుడు 'అక్కా స్కూల్లో నా ఫ్రెండ్స్ అంతా నీ గురించి ఇలా అనుకుంటున్నారు. నిజమా' అని అడుగుతుంటుంది. బాధగా అనిపిస్తుంది. నాతో ఏదైనా సమస్య ఉంటే చెప్పండి. వింటా. అంతే తప్ప దుర్భాషలాడొద్దు. అవి నన్ను, నా కుటుంబాన్ని మానసికంగా బాధపెడుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేసింది రష్మిక.



### మరో ఇంటర్నేషనల్ అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్

ఇప్పటికే ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను గెలుచుకున్న ఆర్ఆర్ఆర్ తాజాగా మరో అరుదైన అవార్డును గెలుచుకుంది. జపాన్ 46వ అకాడమీ అవార్డ్సులో అవుట్ స్టాండింగ్ ఫారిన్ ఫిల్మ్ విభాగంలో అవార్డు వరించింది. కాగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'అవతార్-2'ను కాదని 'ఆర్ఆర్ఆర్' అవార్డును సాధించింది. ఇక గతేడాది భారీ ఎత్తున జపాన్‌లో రిలీజైన ఈ సినిమా 24ఏళ్ల 'ముత్తు' రికార్డును బ్రేక్ చేసి అదరహో అనిపించింది. ఇప్పటి వరకు ఈ సినిమాను జపాన్‌లో 4లక్షల మందికి పైగా వీక్షించారు. జపాన్‌లో అత్యధిక కలెక్షన్‌లు సాధించిన భారతీయ సినిమాగా రికార్డు సృష్టించింది. ఇటీవలే గోల్డెన్ గ్లోబ్ అవార్డు వరించింది.

## క్రీడలు

భారత్, న్యూజిలాండ్ తొలి టి20 మ్యాచ్ జనవరి 27న జరగనుంది.



### ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లోకి సానియా జోడి

ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లోకి సానియా మీర్జా-రోహన్ బొప్పన్న జోడీ ఎంటరైంది. క్వార్టర్స్‌లో ఆ జంటకు వాకోవర్ లభించింది. వాస్తవానికి జెలీనా-డేవిడ్ జంటతో సానియా జోడి క్వార్టర్స్‌లో ఆడాల్సి ఉంది. కానీ ఆటోమేటిక్‌గా సానియా జంటకు వాకోవర్ లభించింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ తన చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ అవుతుందని సానియా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే మిక్స్‌డ్ డబుల్స్‌లో సెమీస్‌కి చేరిన సానియా తీవ్రంగా శ్రమించనుంది.

**నేటి మ్యాచ్‌లు**

హోబార్ట్ హరికేన్స్ x బ్రిస్బేన్ హీట్
(సా.8.30 నుంచి)

# రోహిత్, గిల్ సెంచరీలు న్యూజిలాండ్ టార్గెట్ 386




మూడో వన్డేలో భారత్. కివీస్ ముందు భారీ టార్గెట్ ఉంచింది. నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 385 రన్స్ చేసింది. ఓపెనర్లు శుభ్‌మన గిల్ (112), రోహిత్‌శర్మ (101) సెంచరీలతో చెలరేగి శుభారంభం ఇచ్చారు. మిడిలార్డర్ మరోసారి విఫలం అయింది. అయితే చివర్లో హార్దిక్ పాండ్యా (54), శార్దూల్ ఠాకూర్(25)తో కలిసి స్కోర్‌ను 350 దాటించాడు. అతను 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దూకుడుగా ఆడే క్రమంలో లాంగాఫ్‌లో షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. రోహిత్, గిల్ జోరు చూస్తుంటే భారత్ 400 రన్స్ చేస్తుందని అనిపించింది. కానీ, వాళ్లిద్దరూ వరుస ఓవర్లలో పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చి న కోహ్లి (35), ఇషాన్, సూర్య విఫలమయ్యారు. జాకబ్ డఫీ కోహ్లి, సూర్య వికెట్లు తీసి భారత్‌ను దెబ్బ కొట్టాడు. కివీస్ బౌలర్లలో టిక్నర్, జాకబ్ డఫీ తలా మూడు వికెట్లు తీశారు. బ్రేస్‌వెల్‌కు ఒక వికెట్ దక్కింది. టాస్ గెలిచిన కివీస్ కెప్టెన్ లాథమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు అచ్చొచ్చిన ఇండోర్ పిచ్‌పై భారత ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ వీరబాదుడు బాదారు. కివీస్ బౌలర్లను ఉతికి ఆరేశారు. హిట్‌మ్యాన్, ఆ వెంటనే గిల్ శతకాలు పూర్తి చేసుకున్నారు. గిల్ 13 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 బంతుల్లోనే 112 రన్స్ చేశాడు. ఇద్దరు పోటాపోటీగా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ స్టేడియాన్ని హోరెత్తించారు. వీళ్లిద్దరూ తొలి వికెట్‌కు న్యూజిలాండ్‌పై 212 రన్స్ జోడించారు.

చైతన్యరథం



రాయలసీమలో రాజకీయాలకే కొత్త ఒరవడిని తీసుకొచ్చిన వ్యక్తి పరిటాల రవీంద్ర. ప్రజా సమస్యలపై శ్రద్ధ వహించటంలో నూతన ఒరవడి సృష్టించారు. పరిటాల ఆశయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.
- కంభంపాటి రామ్మోహనరావు, టిటిడిపి సమన్వయకర్త

LISTEN WATCH

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల

**టిటిడిపి సమన్వయ కర్త కంభంపాటి - ఎన్టీఆర్ భవన్‌లో పరిటాల వర్ధంతి - పలువురు నాయకుల నివాళి**



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్‌లో మాజీమంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు పలువురు పరిటాలకు నివాళి అర్పించారు. తెలంగాణ టిడిపి సమన్వయ కర్త కంభంపాటి రామ్మోహనరావు తొలుత పరిటాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటంచేసి, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన పరిటాల చివరివరకూ అదే ఒరవడి కొనసాగించారన్నారు. పరిటాల రాజకీయ ప్రవేశమే ఒక వింత అని ఆయన చెప్పారు. హిందూపూర్‌లో జరిగిన ఒక సభలో ఎన్టీఆర్ ప్రసంగించే సమయంలో అభిమానులు కేరింతలు కొండుతూ, పరిటాల మాట్లాడాలని కోరారన్నారు. అప్పుడు ఎన్టీఆర్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపివేసి పరిటాల చేత మాట్లాడించి అభిమానులను ఉత్సాహ పరిచారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రిగా పరిటాల తన బాధ్యతలను ఎంతో సమర్ధంగా నిర్వహించారన్నారు. ఆ సమయంలో ప్రజాసమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి వేశారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో సామూహిక వివాహాలు పెద్ద సంఖ్యలో జరిపించి పరిటాల రికార్డు సృష్టించారని తెలిపారు. రాష్ట్ర రాజకీయాలలో, ప్రత్యేకించి రాయలసీమలో నూతన తరహా రాజకీయాలకు పరిటాల శ్రీకారం చుట్టారని చెప్పారు. పరిటాల ఆశయాలను నేటి తరానికి అందించటంతో పాటు వాటిని కొనసాగించాల్సిన బాధ్యత అందరిపైన వున్నదని కంభంపాటి పేర్కొన్నారు.

టిడిపి జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మాట్లాడుతూ అస్తమించని రవిగా అందరూ కీర్తించిన పరిటాల రవీంద్రలేని లోటు తీర్చలేనిదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అనుక్షణం అండగా నిలవాలనే ముఖ్య ఉద్దేశంతో పరిటాల పని చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పేదవారి అభ్యున్నతి కోసం పరిటాల రవీంద్ర అండగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిటిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మాట్లాడుతూ పరిటాల ఒక రోల్ మోడల్‌గా వుండేవారన్నారు. పరిటాలలేని లోటు ఎవరూ తీర్చలేరని చెప్పారు. కార్యక్రమంలో టిటిడిపి ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, జేవీజే నాయుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు నెల్లూరు దుర్గా ప్రసాద్, బాల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి తులసి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరాం, ఐ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ, కాళ్లగీత కార్మిక సంఘం నాయకులు స్వామి గౌడ్, గజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యువగళంకు సంఘీభావంగా నేడు బైక్ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుంచి యువగళం పాదయాత్ర చేపడుతున్న సందర్భంగా టిటిడిపి పూర్తి సంఘీభావం ప్రకటించింది. లోకేష్ 25వ తేదీన ఎన్టీఆర్ ఘాట్ వద్ద తొలుత శ్రద్ధాంజలి ఘటించి అనంతరం కడపకు బయలుదేరి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టిడిపి ఆధ్వర్యంలో జూబ్లి హిల్స్‌లోని నివాసం నుంచి ఎన్టీఆర్ ఘాట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా టిటిడిపి నాయకులు పిలుపునిచ్చారు.

# నారా లోకేశ్ కడప పర్యటనలో స్వల్ప మార్పు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. లోకేష్ బుధవారం మధ్యాహ్నం 1.45 గంటలకు ఎన్టీఆర్ ఘాట్‌కు వెళ్లి నివాళలర్పిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. 5 గంటలకు దేవుని గడప వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అనంతరం అమీన్ పీర్ దర్గా, రోమన్ కేథలిక్ చర్చిలలో జరిగే ప్రార్థనల్లో పాల్గొంటారు. రాత్రికి తిరుమల చేరుకుని అక్కడే బసచేస్తారు.

# యువగళం విజయవంతానికి దర్గాలో పూజలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన "యువగళం" పాదయాత్ర విజయవంతం కావాలనీ మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలం, సర్వారెడ్డిపల్లి గ్రామంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ షుకూర్ ఆధ్వర్యంలో నెల్లిగుట్ట సయ్యద్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కర్ సాయిరాం, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జయేందర్, టిఎన్ఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు గణేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అమరేందర్.ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పృథ్వీ .తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలపై మళ్లీ చర్చ

**- పార్టీలు, ఈసి అభిప్రాయం కోరిన లా కమీషన్**

జమిలి ఎన్నికలపై మళ్లీ కదలిక ప్రారంభం అయింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆసక్తి కనబరుస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో 22వ లా కమీషన్ చర్యలకు ఉపక్రమించింది. ఎన్నికల రాజ్యాంగ బద్ధతపై రాజకీయపార్టీలు, కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయాలను లా కమీషన్ కోరింది. మొత్తం 6 అంశాలపై లా కమిషన్ అభిప్రాయాలు కోరుతూ లేఖలు రాసింది. జమిలి ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని, సమాఖ్య వ్యవస్థను పలచన చేసినట్టు అవుతుందా? అని లా కమీషన్ ప్రశ్నించింది.

పార్లమెంట్ లేదా అసెంబ్లీలలో హంగ్ పరిస్థితి ఉత్పన్నం అయినప్పుడు ప్రధాని లేదా ముఖ్యమంత్రిని స్పీకర్ల తరహాలో సభ్యులే ఎన్నుకోవచ్చా? అది సాధ్యమవుతుందా? పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టంలోని నిబంధనలు ఏమైనా మార్పు చేయాలా? తదితర అంశాలపై లా కమీషన్, రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయాలను కోరింది. ఈ తాజా చర్యతో జమిలి ఎన్నికల ప్రతిపాదన మళ్లీ చర్చనీయాంశం అయింది.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

తెలుగు రాష్ట్రాలను చలిగాలులు వణికిస్తున్నాయి. దక్షిణ, ఆగ్నేయల నుంచి వీస్తున్న గాలుల ప్రభావం చూపుతున్నాయి. ఈ కారణంగా తెలంగాణలో రానున్న మూడు రోజులపాటు పొడివాతావరణం ఉంటుందని, హైదరాబాద్‌లో చలి తీవ్రత పెరిగే అవకాశం వుందని వాతావరణ శాఖ వెల్లడించింది.